


దారిని చూపి దరిచేర్చేది పుస్తకం. పుస్తకాలు చదివినవాళ్ళంతా గొప్పవాళ్ళు కాలేకపోవచ్చునేమో కానీ, ఎక్కువమంది గొప్పవాళ్ళకు పుస్తకాలు చదివే అలవాటు ఉంది. మనిషి జీవితాన్ని ప్రభావితం చేయగలిగే అద్భుతమైన శక్తి ఏటా వెలువడే వేలాది పుస్తకాల్లో కొన్నింటికి మాత్రమే ఉంటుంది కనుక వాటిని వెతికిపట్టుకోవలసిన బాధ్యత మనదే. నచ్చిన రంగాల్లో తమ ఆలోచనలు విస్తరింపచేసుకోవడానికీ, పరిణతి పెంచుకోడానికీ పఠనం ఉపకరిస్తుంది. మనమెదడుకు సానబెట్టి, ఏకాగ్రతను ప్రసాదిస్తుంది. ఒత్తిడి తగ్గించి, జ్ఞానాన్ని పెంచుతుంది. విచక్షణతో పాటు విశ్లేషణాశక్తినీ ఇస్తుంది. మాటలో చేతలో రాతలో మనకు దారిచూపుతుంది. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో బుక్ ఫేస్ చూసి ఎన్నాళ్ళయిందని మనలను మనమే ప్రశ్నించుకుంటూ పుస్తకాన్ని అందుకోవాలి, అందుబాటులోనే ఉంచుకోవాలి. పుస్తక పఠనాన్ని పెంచడం సమాజ సమష్టి బాధ్యత. కాబట్టి తెలుగుశాఖ విద్యార్థుల కొఱకు క్షేత్రపర్యటనను నిర్వహించింది.

తెలంగాణ ప్రభుత్వ రోడ్డు రవాణ సంస్థవారి బస్సును అద్దెకు తీసుకోవడం జరిగింది. తేది. 28.12.2021 మంగళవారం ఉదయం పదిగంటలకు బస్సు కళాశాల ఆవరణకు వచ్చింది. విద్యార్థులు మొత్తం 49, వారిలో 32 మంది అమ్మాయిలు, 17 మంది అబ్బాయిలు ఉన్నారు. వారితో పాటు డా. రాపోలు శ్రీనివాస్, తెలుగుశాఖ అధ్యక్షులు, డా. మఠపతి మాంతయ్య, డా. ఎం. మంజుశ్రీ, తెలుగు అధ్యాపకులు, శ్రీమతి ఐ. సంధ్య, కాంట్రాక్ట్ అధ్యాపకులు, శ్రీ జె. రాజశేఖర్, అతిథి అధ్యాపకులతో పాటు డా. నాళేశ్వరం శంకరం, నరేష్, పి.జి. అధ్యాపకులు 8 మంది అధ్యాపకులు వెళ్లడం జరిగింది.

ముందుగా రామకృష్ణ మఠం వెళ్లి విద్యార్థుకు చూపించడం జరిగింది. ఆ తరువాత ప్రక్కనే ఉన్న ఇందిరా పార్క్ కి వెళ్లి భోజనం చేసి మధ్యాహ్నం 2.30 గంటలకు ఎన్.టి.ఆర్. స్టేడియంలోని పుస్తక ప్రదర్శనను సందర్శించడం జరిగింది. ఇక్కడ మొత్తం 250కి పైగా

ఉన్న పుస్తక దుకాణాలలో విద్యార్థులు అనేక విషయాలకు సంబంధించిన పుస్తకాలు కొనుక్కున్నారు. అక్కడకు విచ్చేసిన కవులతో పరిచయం చేసుకున్నారు.




